క్లుప్తంగా

కడపకు వెళ్లి పెన్షన్ అందజేత

రాజుపాళెం : మండలంలోని గోపాయపల్లెకు చెందిన పత్తూరు సంజీవరాయుడుకు ఆరోగ్యం బాగలేకపోవడంతో కడపలోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న క్లస్టర్ వలంటీర్ రామనాథుల ప్రశాంత్ మంగళవారం కడప రిమ్స్‌కు వెళ్లి వృద్ధాప్య పెన్షన్ రూ.3 వేలు సంజీవరాయుడుకు అందించారు. ఆ డబ్బు ఆస్పత్రి ఖర్చులకు వస్తుందని ఆలోచించిన వలంటీర్ అక్కడికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. దీనిపై గ్రామ సర్పంచ్ జీరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు జీరెడ్డి అంజనీకుమారి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నియామకం

పోరుమామిళ్ల : జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా పోరుమామిళ్లకు చెందిన గంగిశెట్టి సత్యనారాయణను నియమించడంతో స్థానిక ఆర్యవైశ్య యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పోరుమామిళ్ల యువకునికి జిల్లా కార్యవర్గంలో ప్రధాన స్థానం లభించడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.

రైతు శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలి

అట్లూరు : రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల శ్రేయస్సే లక్ష్యంగా విధులు నిర్వహించాలని బద్వేలు వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు ఎం. నాగరాజు సూచించారు. మంగళవారం బద్వేలు వ్యవసాయ కార్యాలయంలో బద్వేలు, గోపవరం, అట్లూరు, సిద్దవటం పరిధిలోని వ్యవసాయ అధికారులతో పాటు.. ఆయా మండల పరిధిలోని 33 రైతు భరోసా కేంద్రాల సహాయకులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉండాలని నాగరాజు సూచించారు. మండల వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రాల పనితీరును పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్వేలు, గోపవరం, అట్లూరు సిద్దవటం మండల వ్యవసాయ అధికారులు చంద్రమోహన్ రెడ్డి, రామకృష్ణయ్య, రమేష్‌రెడ్డి, అగ్రీల్యాబ్ అధికారి మాధురి, ల్యాబ్ సిబ్బందిఅరుణ, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్తా బ్రదర్స్ ఇంటింటి ప్రచారం

పోరుమామిళ్ల : ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయం కోసం చిత్తా బ్రదర్స్ మంగళవారం రంగసముద్రం పంచాయతీలో గణేష్‌నగర్, జడ్పీకాలనీ, రాఘవేంద్రనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ రవి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్ ఓటర్లను కోరారు. సంక్షేమం, అభివద్ధి కొనసాగాలంటే జగనన్నను సీఎం చేయాలన్నారు. చంద్రబాబు బూటకపు హామీలు నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో యువజన విభాగం నేత గిరిప్రణీత్‌రెడ్డి, రుద్రవరం రాము, ఎంపీటీసీ మహబూబ్, బూత్ కన్వీనర్లు, వెంకటసుబ్బయ్య, దుర్గం సుధాకర్, సుబ్బయ్య, శివ, బాషాపాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి లక్ష్య సాధన అవసరం

చాపాడు: ఇంజినీరింగ్ చదివే ప్రతి విద్యార్థి లక్ష్య సాధనతో ముందుకెళితే అనుకున్న విజయం సాధిస్తారని సీబీఐటీ కరస్పాండెంట్ వి.జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో మంచి సాంకేతిక పరిజ్ఞానం కలిగిన కళాశాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతోనే సీబీఐటీని స్థాపించామన్నారు. విద్యార్థులు తమ ఆశయాలతో పాటు తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకుని చదువుకోవాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిగ్రహ శక్తి, మహా సంకల్పం వంటి వాటిని ఆలోచనలో పెట్టుకుని చదువుకుంటే తప్పకుండా విజయం సాధిస్తారని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాలలో చదువులో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమెంటో, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీబీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

పోరుమామిళ్ల : నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి అన్నారు. టేకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం నాగార్జునరెడ్డి సందర్శించారు. తరగతి గదులు, నాడు-నేడు పథకం ద్వారా నిర్మిస్తున్న గదులను పరిశీలించారు. అనంతరం పాఠశాల రికార్డు పరిశీలించి, విద్యార్థుల సంఖ్య, గత సంవత్సరం ఫలితాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టేకూరుపేట సచివాలయాన్ని నాగార్జునరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. సమస్యల గురించి విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జగనన్న ప్రభుత్వం అందుకు భిన్నంగా పని చేస్తోందని కితాబిచ్చారు. టీడీపీ, జనసేన నాయకులు వలంటీర్లపై అవాకులు, చవాకులు పేలుతూ వారిని నిందించడం సరికాదన్నారు.

మహిళలకు పట్టాభిషేకం

- ఆడపడుచులకు సీఎం జగన్ కానుక
- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి
- మైదుకూరులో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ


మహిళలకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : పేదలందరికీ ఇళ్ల పథకంలో ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి సర్వహక్కులు కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కొనియాడారు. అక్కాచెల్లెమ్మలకు ఇది ముఖ్యమంత్రి ఇస్తున్న కానుక అని అన్నారు. మైదుకూరు మున్సిపాలిటీలోని 2,121 మంది లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేశారు. పట్టణంలోని డీసీఎల్ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత స్థలాల్లో కట్టుకున్న ఇళ్లకు, జగనన్న కాలనీలో మంజూరైన ఇళ్ల స్థలాలు, ఇళ్లకు సర్వ హక్కులు కల్పిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రిజిస్టర్ చేయించడం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 3,814 మందికి ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు, సొంత స్థలాలు ఉన్న 3,726 మందికి పక్కా ఇళ్లు మంజూరు చేశారన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. 2014లో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబు చేయకుండా మోసగించారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్ 2019 ఏప్రిల్ 19 వరకు ఉన్న డ్వాక్రా మహిళల బకాయిలు రూ.25,600 కోట్లను నాలుగు విడతల్లో డ్వాక్రా మహిళల అకౌంట్లలో జమ చేశారని తెలిపారు. రైతులకు ఏడాదికి రూ.12,500 ప్రకారం రైతు భరోసా కింద ఇస్తామని చెప్పి అంతకంటే ఎక్కువగా రూ.13,500 ఐదేళ్ల పాటు అందించారని కొనియాడారు.

ఆదరించండి

వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరిస్తే మరిన్ని పథకాలు అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, భరత్ కుమార్‌రెడ్డి, కూశెట్టి రాయుడు, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, శక్తి మిషన్ సభ్యురాలు మూలే సరస్వతమ్మ, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, కోఆప్షన్ సభ్యుడు ట్రాక్టర్ గౌస్, సొద్దల సురేష్ బాబు, పత్తూరు వీరభద్రుడు, మామిళ్ల దస్తగిరి, తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సర్కార్

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె పంచాయతీలో మంగళవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని ప్రకాష్‌నగర్, తిప్పిరెడ్డిపల్లె, ఎస్సీ కాలనీ, కొత్తపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఆయన తనయుడు శెట్టిపల్లె నాగిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్పంచ్ బండి నాగేంద్రబాబు, గోపాల్, గురుశేఖర్, బండి మల్లి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, అధికార భాషా సంఘం సభ్యుడు వెంకటయ్య, మైదుకూరు సింగిల్‌విండో చైర్మన్ మూలె సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మైదుకూరు మండలం టి.కొత్తపల్లె గ్రామంలో నిర్మిస్తున్న రామాలయానికి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి రూ.లక్ష విరాళాన్ని అందించారు. మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లెలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న రామాలయానికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఆయన తనయుడు నాగిరెడ్డి గ్రామ పెద్దలు, సర్పంచ్ బండి నాగేంద్ర బాబులకు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

దువ్వూరు: దువ్వూరులోని వనం వీధిలో మంగళవారం రూ.14 లక్షలతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు పనులకు రఘురామిరెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ నడిపి ఓబయ్య, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కానాల ఓబుళరెడ్డి, సర్పంచ్ చెంద్రాయుడు, ఉపసర్పంచ్ కొట్టె మురళి, నాయకులు జెర్రి హరికృష్ణ, సంగన హరినాథరెడ్డి, వీపీ స్వామి, పీవీ రమణయ్య నాయుడు, ఖాజాపీర్, కోగటం వీరారెడ్డి, గోపిరెడ్డి ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాతీర్పు ఏకపక్షమే

- జగనన్న ప్రభుత్వంలో అన్నివర్గాలకు లబ్ధి
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డిని సన్మానిస్తున్న అభిమానులు

ప్రొద్దుటూరు : రానున్న ఎన్నికల్లో ప్రజాతీర్పు వైఎస్సార్‌సీపీకి ఏకపక్షంగానే ఉంటుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మంగళవారం రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎక్కువ శాతం మేలు జరిగిందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. డ్వాక్రా రుణమాఫీతో మహిళా ఆర్థికాభివృద్ధికి మార్గం సుగమమైందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజల తీర్పు సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అనుకూలంగా ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాయకత్వంలో మున్సిపాలిటీని అభివృద్ధి చేశామన్నారు. మైదుకూరు రోడ్డులో రూ.3.66 కోట్లతో డివైడర్లను ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ అమర్చడంతో ఇండియా గేట్‌ను తలపిస్తోందన్నారు. కూరగాయల మార్కెట్, బస్టాండ్, వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజి నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మోపూరి రేవతి, శ్రీనివాసులరెడ్డి, పాతకోట రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, రవి, పాతకోట దస్తగిరిరెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ రమణయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్లు ఆయిల్ మిల్లు ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ జేష్టాది శారద, కౌన్సిలర్లు చింతకుంట సరితారెడ్డి, కమాల్, వరికూటి ఓబుళరెడ్డి, ముదిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, శ్రీతులసి, రమాదేవి, రాయపురెడ్డి, తీట్ల మనోహర్, కంభం వెంకటేష్, నాగులారపు విజయసారథి, రమాదేవి, జయసింహ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శులు పోరెడ్డి నరసింహారెడ్డి, లక్కిరెడ్డి పవన్‌రెడ్డి, పట్టణాధ్యక్షురాలు సునంద, సోములవారిపల్లె సర్పంచ్ ప్రశాంతి, రంగారెడ్డి, పట్టణ సచివాలయాల కన్వీనర్ నాగోశేషారెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, మార్కెట్ దాదాపీర్, కింగ్ బాషా, ఏపీ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాశయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

రాజుపాళెం : ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను జగనన్న ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు . మండల కేంద్రమైన రాజుపాళెంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఏదో ఒక రకంగా మేలు జరిగిందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేయాలని కోరారు. అలాగే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మౌలాలి, ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, సచివాలయాల కన్వీనర్ శేఖర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

చాపాడు : వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఎంపీపీ లక్షుమయ్య అన్నారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన పథకాలను గుర్తు చేయాలని కోరారు. మంగళవారం మండల పరిధిలోని పల్లవోలు, ఖాదర్‌పల్లె గ్రామాల్లో సిద్ధం పేరుతో ముద్రించిన కరపత్రాలు, స్టిక్కర్లను సచివాలయ కన్వీనర్లకు, గృహ సారథులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక విధంగా లబ్ధి చేకూరిందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, గృహసారథుల మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, పల్లవోలు సర్పంచ్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణయ్య, జైనుల్లా, ఉపసర్పంచ్ మాబుసాబ్, సురేష్, గృహ సారథులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమం జగనన్నతోనే సాధ్యం

పోరుమామిళ్ల : ప్రజాసంక్షేమం ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, యువజన సంఘం నేత గిరిప్రణీత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రంగసముద్రం పంచాయతీలో ఎస్టీకాలనీ, ఆదిఆంధ్రపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటకు కట్టుబడి, హామీలు నెరవేర్చిన జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తే ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ఎమ్మెల్యేగా డాక్టర్ సుధను, ఎంపీగా అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రుద్రవరం ప్రసాద్, మాజీ సర్పంచ్ మాల కొండయ్య, మానవహక్కుల రాష్ట్ర నేత గంగన్న, దళిత నేత చెంద్రాయుడు, బూతు కన్వీనర్లు మోపూరి వెంకటసుబ్బయ్య, గురివిరెడ్డి, ఆంజనేయులు, బాషా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మోసపూరిత హామీలు నమ్మవద్దు


ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి

బద్వేలు అర్బన్ : అధికారంలోకి రావాలనే ఉద్దేశ్యంతో టీడీపీ, జనసేన నాయకులు ఇస్తున్న మోసపూరిత హామీలు నమ్మి మోసపోవద్దని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.సుందర్‌రామిరెడ్డి హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో.. 18వ వార్డులో సుందర్‌రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పేదలందరికి సక్రమంగా సంక్షేమ పథకాలు అందాలంటే తిరిగి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలవాలని అన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, కౌన్సిలర్లు రామ్మోహన్, చెన్నయ్య, ఓబుల్‌రెడ్డి, వెంకటసుబ్బమ్మ, నారాయణరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, రజనీకాంత్, మౌలాలి, బుర్రిరాజాయాదవ్, రవిచంద్రారెడ్డి, గురివిరెడ్డి, శ్రీనివాసులనాయుడు, రామచంద్రనాయుడు, బ్రహ్మయ్య, చెన్నయ్య, ఓబులేసు, సుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి, ఇస్మాయిల్, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, బూత్‌కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితులకు భరోసా

- రూ.2 కోట్లతో బీహెచ్‌ఈఎల్ సహకారంతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు
- నేడు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభం


బద్వేలులో ప్రారంభం కానున్న డయాలసిస్ సెంటర్

బద్వేలు అర్బన్ : బద్వేలు నియోజకవర్గం లాంటి వెనుకబడిన ప్రాంతంలో కిడ్నీ బాధితులు చికిత్స కోసం కడప, నెల్లూరు పట్టణాలకు వెళ్లి వ్యయప్రయాసలకు గురయ్యేవారు. ఈ క్రమంలో దివంగత ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య బద్వేలు ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు బీహెచ్‌ఈఎల్ ప్రతినిధులతో మాట్లాడి వారిని ఒప్పించారు. దీంతో బద్వేలు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో 25 పడకల డయాలసిస్ సెంటర్ నిర్మాణం పూర్తి చేసుకుని బుధవారం ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ చేతులమీదుగా ప్రారంభం కానుంది.

ఫలించిన వెంకటసుబ్బయ్య కృషి

2019 ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య నియోజకవర్గంలో పేదలకు ఉపయోగపడేలా ఆసుపత్రిని నిర్మించాలని తరచూ చెబుతుండేవారు. ఈ క్రమంలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ (బీహెచ్‌ఈఎల్)లో ఏజీఎంగా పనిచేస్తున్న దివంగత ఎమ్మెల్యే సోదరుడు జి.సుబ్బారావు డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు తమ సంస్థ ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. దీంతో దివంగత ఎమ్మెల్యే ఈ విషయాన్ని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎంపీ వైఎస్అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వాసుపత్రి ఆవరణలో స్థలం కేటాయించేందుకు ఒప్పించారు. ఈ క్రమంలో సంస్థ ప్రతినిధులు డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు రూ.2 కోట్లు నిధులు మంజూరు చేశారు. ప్రభుత్వం కూడా డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో 20 సెంట్లు స్థలం కేటాయించడంతో పాటు వైద్య సిబ్బందిని, పరికరాలను అందజేసేందుకు ముందుకు రావడంతో మార్గం సుగమమైంది. దీంతో రూ.2 కోట్ల వ్యయంతో సంస్థ ప్రతినిధులు సెంటర్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ప్రభుత్వ ఆధీనంలో రాహేకేర్ సంస్థ వైద్య సిబ్బందిని, పరికరాలను సిద్ధం చేసింది. దీంతో దివంగత ఎమ్మెల్యే డాక్టర్ జి.వెంకటసుబ్బయ్య కల ఫలించింది.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు

నా భర్త దివంగత ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య బద్వేలు ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు చేసిన కృషి ఫలించింది. డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం అడిగిన వెంటనే 20 సెంట్లు స్థలం కేటాయించి వైద్య సిబ్బంది, పరికరాలు అందజేయడం గొప్ప విషయం. నియోజకవర్గ ప్రజల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

డాక్టర్ దాసరి సుధ, ఎమ్మెల్యే

బూత్ కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలి

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరెడ్డి

బి.కోడూరు: బూత్ కన్వీనర్ సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన బి.కోడూరు సొసైటీ కార్యాలయంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మేం సిద్ధం – మా బూత్ సిద్ధం' కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పార్టీ అభివృద్ధి కోసం ఒక సైనికుడిగా పని చేయాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నరసింహారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు యోగానందరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

మండలంలోని పాయలకుంట్ల పంచాయతీ పరిధిలోని మాధవరాయునిపల్లెలో మంగళవారం గోవిందరెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.40 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సిమెంటు రోడ్లను ప్రారంభించారు. మాజీ వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యోగానందరెడ్డి ఆధ్వర్యంలో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న మినరల్ వాటర్ ప్లాంట్‌కు భూమిపూజ చేశారు. అలాగే గ్రామంలో సుమారు 150 మంది కుటుంబాలకు జగనన్న భూరక్ష – శాశ్వత పథకం ద్వారా లబ్ధిదారులకు రెవెన్యూ అధికారులతో పట్టాలు మంజూరు చేయించి రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోవిందరెడ్డి మాట్లాడుతూ 2004 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొన్నానని, అప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, ఎంపీపీ కోడూరు చెన్నమ్మ, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, పాయలకుంట్ల సర్పంచ్ రమణమ్మ, బి.కోడూరు సర్పంచ్ మునిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన

బి.కోడూరులో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఏ మేరకు లబ్ధి చేకూరిందో అడిగి తెలుసుకున్నారు. మరింత లబ్ధి చేకూరాలంటే మరోమారు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను గెలిపించుకోవాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. జేసీఎస్ కన్వీనర్ నరసింహారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ చెన్నమ్మ, రామిరెడ్డి, జయరామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, కేశవరెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

పోరుమామిళ్ల: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేశారు. దమ్మన్నపల్లె హరిజనవాడకు చెందిన సుమలతకురూ.లక్ష చెక్కు, పోరుమామిళ్ల బలిజకోటకు చెందిన మహాలక్షుమ్మకు రూ.65 వేల చెక్కును అందజేశారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, వైస్ ఎంపీపీ సీఎం బాష, ఎంపీటీసీ ఇస్సాక్, ఓబయ్య, కృష్ణ పాల్గొన్నారు.

సమస్యలుంటే పోలీసులకు చెప్పండి

ప్రొద్దుటూరు క్రైం : గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని డీఎస్పీ మురళీధర్ సూచించారు. మండలంలోని చెన్నమరాజుపల్లె గ్రామంలో మంగళవారం రాత్రి డీఎస్పీ పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని చావిడి వద్ద గ్రామ సభ నిర్వహించారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా గ్రామాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే వాటి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు.

ఈకేవైసీ చేసుకుంటేనే ఎల్‌పీజీ సబ్సిడీ

ప్రొద్దుటూరు క్రైం : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎల్‌పీజీ వినియోగదారులు ఈ నెల 31లోగా ఈకేవైసీ చేసుకోవాలని జిల్లా ఐఓసీ ఎల్‌పీజీ అసోసియేషన్ ప్రెసిడెంట్, స్థానిక అమ్మవారి ఇండేన్ ఏజెన్సీ యజమాని కె.సూర్యనారాయణ ఆచారి ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఆయా ఎల్‌పీజీ ఏజెన్సీకి వెళ్లి తప్పకుండా ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. ఈ కేవైసీ చేసుకున్న వినియోగదారులు మాత్రమే సబ్సిడీకి అర్హులవుతారని ఆయన తెలిపారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

గోపవరం : శివరాత్రి సందర్భంగా ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించే మల్లెం కొండేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను మంగళవారం తహసీల్దారు రోశన్న, ఎంపీడీఓ సుబ్రమణ్యం, దేవదాయశాఖ ఈఓ శివయ్య పరిశీలించారు. తాగునీరు, శానిటేషన్, విద్యుత్, పోలీసు బందోబస్తు, ఎక్సైజ్, అటవీశాఖ అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాలక మండలి చైర్మన్ రెడ్డిపల్లె గోవిందరెడ్డి కొండపైన భక్తులకు శాశ్వత ప్రాతిపదికన తాగునీరు, జనరేటర్ సౌకర్యం కల్పించారు. దేవదాయశాఖ, పాలకమండలి సమన్వయంతో ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. అధికారుల వెంట ఆర్ఐ అమర్‌నాథ్‌రెడ్డి, వీఆర్ఓ ఓబులేసు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవితేజ, పీఆర్ ఏఈ చిట్టిబాబు ఉన్నారు.

పేదల జీవితాల్లో వెలుగు నింపడమే జగనన్న ధ్యేయం

పోరుమామిళ్ల : పేదల జీవితాల్లో వెలుగు నింపడమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని వైస్ ఎంపీపీ సీఎం బాష పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని 15వ వార్డులో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో బాషా మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. అందరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎంపీటీసీ ఇస్సాక్, జిల్లా మైనారిటీ సెక్రటరీ హబీబ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు, వార్డు మెంబర్లు నాయబ్ రసూల్, గురయ్య, పాదిలి మస్తాన్, కరీముల్లా, బూతు కన్వీనర్లు పాల్గొన్నారు.

బూత్ కన్వీనర్లు ఇంటింటికి తిరగాలి

ప్రొద్దుటూరు : బూత్ కన్వీనర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలని జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చెన్నమరాజుపల్లె గ్రామ సచివాలయంలో మంగళవారం చెన్నమరాజుపల్లె, కామనూరు గ్రామాలకు సంబంధించిన పోలింగ్ బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం సిద్ధం కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ శ్రీనివాసులు, రామ వరదరాజులరెడ్డి, మౌలాలి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.